క్లుప్తంగా

విద్యార్థులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నాగార్జునసాగర్ : మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర వెనకబడిన తరగతుల గురుకుల విద్యాలయం పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీకాంత్, రమేష్, మహేష్, ఆంజనేయులు, వైద్యులు చక్రపాణీ, కిషోర్, మత్స్యగిరి, నితీష్, రవికృష్ణ, నగేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

మేరు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రాము



రామును సన్మానిస్తున్న నాయకులు

చింతపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన మేరు సంఘం ఎన్నికల్లో చింతపల్లి మండల కేంద్రానికి చెందిన పానుగంటి రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మేరు కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన మేరు కుల సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మేరు సంఘానికి ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వం తరపున వచ్చే పథకాలను మేరు కులస్తులకు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం మండల అధ్యక్షుడు వెన్నం శేఖర్, గౌరవ అధ్యక్షులు రేణుకుంట్ల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి రాజేశ్, చంద్రశేఖర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నరసింహారావు



డిండి : మండల పరిధిలోని కామేపల్లి గ్రామానికి చెందిన మాధవరం నరసింహారావు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ప్రకటించారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ నరసింహారావును శాలువా కప్పి సన్మానించారు. అనంతరం బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన వారందరికి నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట ఆ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, కళ్యాణ్‌నాయక్, అంజయ్య, సైదులు, అంజి, బహుదూర్‌సింగ్ తదితరులున్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



సరితను సన్మానిస్తున్న నేతలు

హాలియా : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వర్ధమాన కవయిత్రి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఓరుగంటి సరితనరేష్‌ను ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఓరుగంటి సరితకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అనుముల మండల అధ్యక్షుడు పాంపాటి పాండరయ్య, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్, నాయకులు ఓరుగంటి నరేష్, కుంచం హరివర్ధన్ తదితరులు ఉన్నారు.

బీజేపీ టికెట్ కోసం పలువురు నేతల దరఖాస్తు

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని సాగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సాగర్ నియోజకవర్గంలో అనుముల మండలానికి చెందిన పోగుల నాగార్జున్‌రెడ్డి, తిరుమలగిరి(సాగర్) మండలానికి చెందిన జిల్లా గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి కేతావత్ బాస్కర్‌నాయక్, నిడమనూరు మండలంలోని చిట్టిమల్ల సైదులు, త్రిపురారం మండలంలోని అటికెల లింగయ్య దరఖాస్తు చేశారు.

ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

నాగార్జునసాగర్ : తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూషశరత్‌రెడ్డి, వైస్ చైర్మన్ మంద రఘువీర్, రజక సంఘం జిల్లా కన్వీనర్ పగిళ్ల సైదులు, బత్తుల సత్యనారాయణ, రాహుల్‌యాదవ్, నరేష్, కృష్ణ, శ్రీనివాస్, మధు, చంద్రమౌళి, ఇస్తారి, నాగార్జున, అర్జున్, శ్రీహరి, వాసు, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, చెన్ను సుందర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవరకొండ : దేవరకొండ సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని దేవరకొండలోని ఆపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ దేవరకొండ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాములు, నాయకులు ఆంజనేయులు, ఎండీ మైనొద్దీన్, మల్లయ్య, బుచ్చయ్య, పాల్గొన్నారు.

పెద్దవూర : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు వెంకన్న, యూత్ అధ్యక్షుడు శేఖర్, నాయకులు నారాయణదాసు మల్లిఖార్జున్, సైదులు, శంకర్, నవీన్, బొడ్డు సాయి, రఘు పాల్గొన్నారు.



నాగార్జున సాగర్ : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే భగత్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ప్రధాన సెంటర్‌లో ఆమె చిత్రపటానికి స్థానిక సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, రజక సంఘం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులిర్పించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, రజక సంఘం గౌరవ అధ్యక్షులు పాతనబోయిన వనమాలు,యువజన సంఘం మండల అధ్యక్షుడు జూపల్లి గోపి, ఏడుకొండలు, మట్టయ్య, రాజశేఖర్, నరేష్, పవన్ పాల్గొన్నారు.

హాలియా : హాలియా పట్టణంలో ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు ఎడారి నరేష్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అంజయ్య, మున్సిపాలిటీ అధ్యక్షుడు కృష్ణ, నాయకులు సిద్ధాంతి కృష్ణ, సురేష్, సతీష్, మహేష్, తిరుమలేష్, నాగరాజు, నరేందర్, సతీష్, మహేష్, శ్రీను, వేణు, సైదులు, లింగయ్య, ఉన్నారు.

గుర్రంపోడు : తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని మండలకేంద్రంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. రజక సంఘం మండల శాఖ అధ్యక్షుడు పగిల్ల లాలయ్య ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్‌మియా, నాయకులు ముష్టిపల్లి లింగస్వామి, రావుల కల్యాణ్, పోలేపల్లి నర్సింహ్మ, జగన్,పవన్ తదితరులు పాల్గొన్నారు.



సాగర్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జానారెడ్డి

మిర్యాలగూడ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సాగర్ రోడ్డులోని ఆమె విగ్రహానికి ఆదివారం పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు బాసాని గిరి, నాయకులు వస్కుల మట్టయ్య, ముండ్లగిరి కాంతయ్య, డాక్టర్ రాజు, దేవరకొండ వెంకన్న, రవి, నాగభూషణం, సుధాకర్, సత్యనారాయణ, దుర్గయ్య, తుకారం, నారాయణ, మల్లేష్, లింగయ్య, దశరథనాయక్

త్రిపురారం : మండలంలోని పెద్ద వుల పల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాము, కోటేష్ యాదవ్, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: తెలంగాణ విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం పలు సంఘాల నాయకులు, పలు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్‌పేట వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పించారు.



మిర్యాలగూడ : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు



హాలియా : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నేతలు



దేవరకొండ : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

మెగా జాబ్ ఫెయిర్‌ను జయప్రదం చేయాలి

హాలియా : పట్టణంలోని లక్ష్మీ నరసింహా గార్డెన్స్‌లో ఈనెల 16న నిర్వహించనున్న మెగా జాబ్ ఫెయిర్ కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపునిచ్చారు. ఆదివారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి మెగా జాబ్ ఫెయిర్ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో ఈనెల 16న పట్టణంలోని లక్ష్మీ నరసింహా గార్డెన్‌లో టాస్క్ వారు ఏర్పాటు చేసే మెగా జాబ్ ఫెయిర్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 20 ప్రముఖ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నాగార్జున సాగర్ నియోజకవర్గ నిరుద్యోగ, యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, నడ్డి బాలరాజు యాదవ్, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, పగిళ్ల సైదులు, యూత్ అధ్యక్షుడు సైదాచారి, నడ్డి సత్యం , అజ్జర్, జింకల ప్రసాద్, కొండేటి అశోక్, బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



హాలియా : మెగా జాబ్ ఫెయిర్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం

కొండమల్లేపల్లి : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మన ఊరు – మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొండమల్లేపల్లి మండలం చింతచెట్టుతండాలో రూ.3.20 కోట్లతో చేపడుతున్న అభి వృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే చింతచెట్టుతండాలో రూ.1.44 కోటట్లో బీటీ రోడ్డు పనులకు, జేత్యతండాలో రూ.1.17 కోట్లతో బీటీ రోడ్డు పనులకు, చింతచెట్టు తండాలో, జేత్యతండా, పూల్‌సింగ్‌తండాలలో రూ.25 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జేత్యతండాలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. రూ.20లక్షలతో నిర్మి స్తున్న గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 500 జనాభా దాటిన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. 'మా గూడెంలో మా రాజ్యం.. మా తండాలో మా పాలన' కావాలనే గిరిజన బిడ్డల దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. గిరిజనులకు రిజర్వేషన్లను 6శాతం నుంచి 10శాతానికి పెంచడం ద్వారా గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజురెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మేకల శ్రీనివాస్‌యాదవ్, నేనావత్ రాంబాబు, సర్పంచ్ కేతావత్ కై క భద్రునాయక్, ఎంపీటీసీ నేనావత్ లక్కిదాస్, రమావత్ తులసిరాం, రమావత్ భీమ్‌సింగ్, నేనావత్ శంకర్‌నాయక్, రమావత్ రాములు, శివ, నాను, పవన్, పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న స్నేహితులు

నిడమనూరు : అనారోగ్యం కారణంగా భర్తను కోల్పోయిన తమ స్నేహితురాలికి రూ.50వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు తోటి స్నేహితులు. మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన సంధ్య భర్త గిరి ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంధ్యది తిరుమలగిరి మండలం రాజవరం గ్రామం. తుమ్మడంకు చెందిని గిరితో వివాహం కాగా వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రాజవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005–06లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన వారందరూ కలిసి రూ.50వేలు జమ చేసి ఆదివారం తుమ్మడంలో సంధ్యకు అందజేశారు. ఈ సందర్భంగా గిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంధ్యను పరామర్శించి భవిష్యత్‌లో సైతం అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



సంధ్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

అధికారమే లక్ష్యంగా పని చేయాలి



మాట్లాడుతున్న సాధినేని శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ టౌన్ : అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా బీజేవైఎం కార్యకర్తలు ఇప్పటి నుంచే సైనికుడిలాగా పని చేసి అధికారంలోకి తీసుకరావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని తడకమళ్ల రోడ్డులో గల సరస్వతి శిశు మందిర్‌లో బీజేవైఎం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బీజేవైఎం కన్వీనర్ పెదమాం భరత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో యువ మోర్చాదే కీలక పాత్ర అని, పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయడంతో పాటు కేంద్రం పేదల కోసం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిల్లంచర్ల అభి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా యువత ముందుకు వెళ్లాలన్నారు. కష్టపడిన వారికి పార్టీలో మంచి గుర్తింపు అనేది ఉంటుందన్నారు. పార్టీ కార్య కర్తలు, బిజెవైఎం కార్యకర్తలు సమష్టి కృషితోనే విజయం సాధించగలుగుతామన్నారు. ఈ సమావేశంలో బీజేవైఎం సోషల్ మీడియా కో కన్వీనర్ జాన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బిల్లకంటి మధు, ఉయ్యాలవాడ వెంకి, అసెంబ్లీ నాయకులు నరేష్, మండల బీజేవైఎం అధ్యక్షులు నల్లగంతుల నాగరాజు, మాలోతు రంగారెడ్డి, మేడి నవీన్, మోదాల అశోక్, జనార్దన్, మధు, నరేష్, మహేష్, ఉదయ్, అక్షయ్, కిషన్ నాయక్, మహేష్, శివ, రాజశేఖర్, మహేందర్ తదితరులున్నారు.

మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భాస్కర్ మృతి



వేములపల్లి : మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పుట్టల భాస్కర్ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. కొద్దిరోజులుగా భాస్కర్ లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. భాస్కర్ మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఆసుపత్రిలో బిల్లులను సైతం చెల్లించి మృతదేహాన్ని వేములపల్లికి తీసుకొచ్చారు. ఆయన మృతదేహాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, నాయకులు మజ్జిగపు సుధాకర్‌రెడ్డిలు సందర్శించి నివాళులర్పించారు.

దేశంలో దళితులకు రక్షణ కరువు



మాట్లాడుతున్న పోలే రవి

మిర్యాలగూడ టౌన్ : దేశంలో దళితుల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలంగాణ దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పాలే రవి, ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు దైద సత్యం మాదిగ అన్నారు. ఆదివారం పట్టణంలోని గాంధీ పార్క్ పాఠశాలలో దళిత ఐక్య మహాసభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణాలో ఒక వైపు మహిళలపై జరుగుతున్న దాడులు, మరో వైపు విద్యార్థినులపై జరుగుతున్న దాడులు, ఆత్మహత్యలు, అత్యాచారాలు జరుగుతున్న పాలక ప్రభుత్వాలు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు అవుతున్నప్పటికీ అంబేడ్కర్ కల్పించిన రాజ్యాంగ ఫలాలు దళితులకు అందడం లేదన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉబ్బపల్లి కాశయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు రెమడాల పరశురాములు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్ నాయక్, వివిధ సంఘాల నాయకులు ఇస్లావత్ సైదానాయక్, వజ్జగిరి అంజయ్య, ప్రభాకర్, కోటేష్, దశరథ, నగేష్, సైదులు, అభిరామ్, గణేష్, వెంకటమ్మ, కళావతి, అనసూర్య, రాఘవేంద్ర, శ్రీనివాస్, వెంకటయ్య పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసేలా చూడాలని ఎమ్మెల్యేకు వినతి

హాలియా : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేసే విధంగా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు శిరందాసు రామదాసు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘం నేతలు ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో సీపీఎస్‌ని రద్దు చేసి దక్షిణ భారత దేశంలో సీపీఎస్‌ని రద్దు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలవాలన్నారు. పాత పెన్షన్ అమలు చేయడం ద్వారా ప్రభుత్వానికి లాభమేనని 15 ఏళ్ల తరువాత సీపీఎస్ ఉద్యోగులకు పెన్షన్ ఇచ్చే అవసరం ఉందని దానివల్ల ఇప్పటికిప్పుడు ఎలాంటి ఆర్థిక భారం రాష్ట్ర ప్రభుత్వంపై ఉండబోదన్నారు. సీపీఎస్ రద్దు విషయంలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పంకజ్‌రెడ్డి, జిల్లా బాధ్యులు రవికుమార్, పూర్ణ చందర్, వేణుధర్, రవీందర్‌రెడ్డి, రియాజ్, శివకుమార్‌రెడ్డి, రేపాల అశోక్, దేవేందర్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే నోముల భగత్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘ నేతలు

యూఎస్‌ఎఫ్‌ఐ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

దేవరకొండ : ఈనెల 25, 26 తేదీల్లో దేవరకొండ పట్టణంలోని స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించ తలపెట్టిన యూఎస్‌ఎఫ్‌ఐ దేవరకొండ డివిజన్ కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని యూఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు వంగూరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం దేవరకొండలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆయన స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. సమావేశాలకు పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరుకావాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కలమూరి పరశురాం, సొభాన్, మహమూద్, ప్రభు, రాజేష్ పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్లు

ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ బజారులోని దేవాలయంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం రెండు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్‌రవీంద్రకుమార్ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యం



మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎన్ఆర్ఐ కొంపల్లి శ్రీనివాస్, బీజేపీ నాయకురాలు కంకణాల నివేదితారెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి మోదీ పిలుపు మేరకు 'మేరీ మాటి – మేరా దేశ్' ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొంపల్లి గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి అమరవీరుల స్థూపం నిర్మాణానికి ఇంటింటికి పిడికెడు మట్టిని సేకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చలమల వెంకట్‌రెడ్డి, పాండు నాయక్, మెండె అనీల్ కుమార్, వల్లవాయి అశోక్, ఆంగోతు నగేష్, జంగాల అనీల్, మణికంఠ, బిక్షమయ్య, మెండె మల్లమ్మ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి

మిర్యాలగూడ టౌన్ : బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లో చేపట్టిన బీసీల సింహగర్జనకు ఆదివారం మిర్యాలగూడ నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ తరలివెళ్తున్న వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. తరలివెళ్లిన వారిలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావు యాదవ్, ఎర్రబెల్లి దుర్గయ్య, రాపోలు పరమేష్, సందెనబోయిన జయమ్మ, బంటు కవిత, రవి, శ్రీనివాసచారి, సైదులు, సతీష్, వెంకటేష్, మల్లమ్మ, శ్రీనివాస్, తదితరులున్నారు.



బీసీల సింహ గర్జనకు తరలివెళ్తున్న నాయకులు

ఊరూరా బోనాల పండుగ

మిర్యాలగూడ టౌన్ : శ్రావణ మాసంలో చివరి ఆదివారం కావడంతో పట్టణంలోని గాంధీనగర్(కలాల్‌వాడ)గల ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలను సమర్పించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులు కొత్త మట్టికుండలో వండిన నైవేద్యంను ఆనవాయితీగా కుండకు పసుపు, కుంకుమలు, వేప మండలతో బోనం నెత్తిపై పెట్టుకొని మేళతాళాలు, డప్పులతో బోనాలు ఊరేగింపుగా అమ్మలకు ఇష్టమైన బోనాన్ని తీసుకచ్చి సమర్పించారు. అదే విధంగా భక్తులు అమ్మవారికి ఇష్టమైన గాజులు, కుంకుమ, పసుపు, చీరలను తీసుకవచ్చి మొక్కలను తీర్చుకున్నారు. అలాగే ఈదులగూడెంలోని ముత్యాల పరమేశ్వరీ అమ్మవారికి బోనాలతో భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి సమర్పించారు. ముందుగా దోర్బల గుణాకరశర్మ, రాజమౌళి శర్మలు అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకాలను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ బండి కృష్ణారెడ్డి సభ్యుల ఆధ్వర్యంలో చండియాగం నిర్వహించారు. అదే విధంగా అమ్మవారి వద్ద గల పోతు రాజుకు కూడా ప్రత్యేక పూజలు చేశారు.

చింతపల్లి : మండల పరిధిలోని గొల్లపల్లి, కుర్రంపల్లి, కుర్మేడు, తక్కెళ్లపల్లి నసర్లపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం ముత్యాలమ్మ, పెద్దమ్మతల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలతో పూనకాలు ఊగుతూ డప్పు చప్పుళ్లతో గ్రామ పురవీధుల గుండా బోనాలను ఊరేగిస్తూ నైవేధ్యాన్ని దేవాలయంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ అమ్మవారికి బోనాల పండుగ వైభవంగా నిర్వహించారు. మహిళలు తమ కుటుంబ సమేతంగా అమ్మవారి వద్దకు వచ్చి తమ మొక్కలను తీర్చుకున్నారు. భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి బోనాలు అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులున్నారు.

పెద్దవూర : మండలంలోని తుంగతుర్తి, తమ్మడపల్లి, కొత్తలూరు, పెద్దగూడెం తదితర గ్రామాల్లో ఆదివారం ఘనంగా బోనాలు నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో పాడిపంటలు బాగా పండాలని, పశువులు వృద్ధి చెందాలని, ఆయురారోగ్యాలు కలగాలని గ్రామాల్లో వనదేవతలకు బోనాలు సమర్పించడం పరిపాటిగా వస్తుంది. అనంతరం ఆయా గ్రామాల్లోని గ్రామ దేవతలకు జంతువులను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. చెట్లకిందికి వెళ్లి వంటలు వండి సహపంక్తి భోజనాలు చేశారు.

మాడుగులపల్లి : మండలంలోని మద్రిగూడెం గ్రామంలో గ్రామస్తులు బోనాల పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతులు డప్పుచప్పుళ్లు, నృత్యాల కోలాహలం నడుమ ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మకు నైవేద్యం సమర్పించారు. అనంతరం కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కు చెల్లించుకున్నారు. బోనాల పండుగ నేపథ్యంలో గ్రామంలో సందడి నెలకొంది.



పెద్దవూర : తమ్మడపల్లిలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు



మిర్యాలగూడ టౌన్: బోనాలను సమర్పించేందుకు క్యూలో నిలుచున్న మహిళలు



చింతపల్లి : గొల్లపల్లిలో..